
జీవితంలో కష్టాలున్నాయి, కన్నీళ్ళున్నాయి, రాళ్ళు విసిరే మనుషులూ పక్కనే వున్నారు. అయితే జీవితంలో యెప్పుడో పూలగాలి వీస్తుంది, పూలు విసిరేవాళ్ళూ పక్కన్నే వుంటారు ! అదే తమాషా !

పదేళ్ళనాడు నేను గర్వంగా కాలరెత్తుకుని తిరిగాను. అప్పుడు భవిష్యత్ నాకో కమ్మటి కల...

ఈ విశాల ప్రపంచం అనే మాట పూర్తిగా నమ్మి నేను దానిలో విరాట్ స్వరూపినని గర్వపడ్డ వాణ్ణి !



గతుకుల బాటలో బండిగా మారి. ఆ
రికి దారి తప్పి ముళ్ళడొంకలోచిక్కు
కున్న చందంగా మారింది.

రెండు చేతులా గడించి పది చేతుల్తొ

# పువ్వులు విసిరేవాళ్ళు!

శ్రీసుభా

ఐదేళ్ళు గడిచాయి. నా జీవితం మీద ఒక్కొక్కటిగా క్రీనీడలు కమ్మడం మొదలుపెట్టాయి. కాలేజీ చదువు అమితసంతోషంగా మొదలయి,

ఖర్చుపెట్టే తల్లిదండ్రులకు వారసుణ్ణి నేను. రేపుని నమ్మని నాన్న; భేషజాల చుట్టూ తిరిగే అమ్మ; నిరాశ కంఠం వరకూ రాగా పెళ్ళికి దూరమయి భవిష్యత్ చిట్లి పగిలిన అద్దంలాంటి అక్క సీత.

నిజానికి మా ఇంట్లో వుండి చదువుకుని పెరిగి పెద్ద వాడయిన బావ సీతక్కకి భర్త కావాల్సినవాడు. మా ఊహ తెలిసి, అత్తయ్యా, మామయ్యా అతగాడి గొంతు నొక్కి మా ఇంటి నుంచి దూరం చేశారు. దాంతో నాన్న వెన్ను మీద కనబడని గాయం అయింది. అమ్మ కన్నీటి కడవగా మారింది. అక్క సరే సరి- చీకటి కాచే సిన నక్షత్రం అయింది.

* * *

మరో రెండేళ్ళు....

నాన్న పోయాడు. ఊరిలో ఆయనకున్న పేరు ప్రఖ్యాతులు, మంచితనం ఆయనతో పాటు స్మశానం వరకూ వెళ్ళి వీడ్కోలిచ్చి ఆ తర్వాత తలుపులు మూసుకుని కొంగ జపం మొదలుపెట్టాయి.

"ఏదైనా వుద్యోగం చూసుకోరా.... ఇల్లు గడవాలిగా మరి" అంది అమ్మ, ఓ రోజు.

నేనేం మాట్లాడలేదు .... ఉద్యోగాన్వేషణ దేవుడికోసం భిక్షుడు చేసే తపస్సు లాంటిదని నాకు తెలుసు.

"ఓసారి మామయ్యని కలుస్కోరా. వాడికి పెద్ద పెద్దవాళ్ళందరూ తెలుసు...."

"మామయ్యనా?"

"సిగ్గుపడితే పన్లెలా అవుతాయిరా... అవసరం మన్ది...."

ఇల్లు కదలాలంటే డబ్బుకావాలి. నేను డబ్బుకోసం యెవరి దగ్గరకు పోవాలా అని ఆలోచిస్తూంటే సీతక్క తనచేతి బంగారు గాజులు తీసింది.

"ఇవెందుకే...."

"అవసరానికి ఉపయోగపడతాయని ఆడవాళ్ళ వంటిమీద నగలు వేసే ఆచారం పుట్టిందేమో? వుంచు...."

"ఆడపిల్ల వంటిమీద బంగారం తీసుకోవడం అన్యాయం."

"ఆడపిల్లలు బంగారం మోయడం అవివేకం అన్నారు గాంధీగారు"- సీత నవ్వింది.

"నువ్విచ్చిన బంగారానికి వడ్డీగా నీకు బావనివెదకితెస్తానునరేనా" అన్నాను. అంత విషాదకరమైన సన్నివేశాన్ని భరించలేక గుండెలోంచి మంట వస్తూంటే పెదాలమీద నవ్వుని పుట్టిస్తూ సీత కూడా నవ్వింది. కళ్ళల్లో నీటి పొరలు జిగేల్‌మన్నాయి. పదేళ్ళ క్రితం నగలతో నిత్యకళ్యాణిలా వుండాలని అల్లరి చేసే సీత ఈ రోజు


# ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**

F-15 'EVEREST' 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

# తెల్ల మచ్చల వైద్యం

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి




తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు మంచి ప్రశంసలు అందిస్తారు. ... చర్మం యొక్క రంగు ... తెల్ల మచ్చలు ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును వ్యక్తిగతంగా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్నిచూపి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

# చిత్రకళ





...పితం ... ఫోన్ ...846...

మీరు మీ ఇంటియందుండే తపాలా పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. యావద్భారత దేశమునుండియు విదేశముల నుండియు అనేకమంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులలో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.

**SANTHANU'S CHITRA VIDYALAYAM. (J)**

**179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.**

స్నేహమేరా జీవితం !

ఆంధ్రదేశంలో మొదటిసారిగా దేశ విదేశీయుల ఫొటోలతో ఆకర్షణీయంగా ప్రచురిస్తున్న మా తొలి పంచిక "స్నేహజ్యోతి"కై ఉత్సాహం ఉన్న వారు ఎవరైనాసరే- తమ ఫొటో, వివరాలతో యాభై పైసల స్టాంపులు జత పరచి పంపండి. సెప్టెంబర్ 30 లోపు అందిన వాటిని ఫ్రీగా ప్రచురిస్తాం! అందరికి ఆహ్వానం!!

INTERNATIONAL FRIENDS,
Bhavajipet, Vijayawada-520003.

VTS 1/80

దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు,హెర్నియా. చర్మవ్యాధులకు పోస్టు ద్వారావంబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషన్‌లేకుండ రండి.

డా॥ దేవర,
5/1,బ్రాడిపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26.నార్త్‌బోగ్‌రోడ్,మద్రాసు-17. మార్వాడిగుడివద్ద,తెనాలి.ఫోన్.551.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్ & బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారుచేయబడుచున్నవి.
అశోకాపెన్‌వర్క్సు,తెనాలి.(ఆంధ్ర)

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

తెల్ల వెంట్రుకలు

మా ఆయుర్వేద చికిత్స మీ వెంట్రుకలు తెల్లబడకుండా ఆపుతుంది. మరియు తెల్లని వెంట్రుకలను నల్లగా మారుస్తుంది. 20-9-80 వరకు ఒక సీసా ఉచితం. అటు పిమ్మట ఒక సీసా ధర రు. 14/- 3 సీసాలు రు. 39/- ఇంగ్లీషులో ఇప్పుడే మీ ఆర్డరు పంపండి.

HIND CHIKITSALAYA (B. H. 25)
P.o. Katri Sarai (GAYA)

పాడుపడి గతజ్ఞాపకాలతో వెలవెల బోయే మహా భవంతిలా మిగిలిపోయింది.

"వెళ్ళిరారా" అంది సీత ఆ నిశ్శబ్దం కోతనుంచి తప్పుకుంటూ.

* * *

మామయ్య నన్ను చూసి పెద్దగా ఆనంద పడలేదు.... ముభావంగా పలకరించాడు. రాజు బావ కూడా అంతే చేశాడు. మధ్యాహ్నం భోజనాలు అయ్యాయి. నేను కంచం దగ్గర నుంచి లేచి వెడుతూంటే అత్తయ్య అడిగింది.

"మామయ్య అడగమన్నారు. అమ్మ పనిమీద పంపిందా నిన్ను" నేను చెప్పాను. "ఊహూ" అనుకుంటూ అత్తయ్య వెళ్ళిపోయింది. లోపలినుంచి అరుణ వచ్చింది. అరుణ మామయ్య కూతురు.

"నల్లపూస వయిపోయావ్" అంది. అరుణని చూసి పదేళ్ళయింది. వెనకటి రోజుల్లో మేం అందరం మా దొడ్లో పడి పౌరాణిక నాటకాలు, మినీ సినీ ప్రదర్శనలూ అంటూ ఆటలాడుకునే వాళ్ళం. చాలా చనువుగా వుండేవాళ్ళం. కాలం, వయసూ కలిసి స్నేహితులయిన స్త్రీ పురుషుల్ని స్నేహం గడినుంచి పరిచయస్తుల జాబితాలోకి తోస్తుంది కాబోలు. అరుణ చాలా మారింది. ఒకసారి కాదు, కన్ను తిప్పుకోకుండా చూడాలనిపించేలా ఎదిగాయి శరీరంలోని ప్రతీ విభాగం.

"చదువుతున్నావా?"

"మానేశాను."

"ఎందుకని?"

"ఏం చదువో బావా. బోర్....అంతా హస్కు....హాయిగా తెలుగు నవలలు చదువుకుంటున్నా...."

"తెలుగులో బుర్ర పెంచగల పుస్తకాలు కొద్దిగానే వున్నాయి. అవే చదువు.... లేకపోతే ప్రమాదం...."

"ఏం ప్రమాదం అమ్మో .... ఎవడ్నయినా ప్రేమించి పోతానని భయంగా వుందా....?"

"నువ్వు ప్రేమించిపారేస్తే ప్రమాదం లేదు..వాడు ప్రేమించి...." ఆగిపోయాను.

"ఛీ ఫో" అంది అరుణ....ఆ తర్వాత క్షణం ఆగి.... "చాలాకాలం తర్వాత వచ్చావు మా ఊరు.... అసలు మళ్ళీ కన బడవనుకున్నాను...."

"ఏం...."

"సీతని రాజుగాడు చేసుకోలేదుగా, వాడో రాస్కెల్...."

"అలాగని మనం చుట్టాలం కాక పోతామా?...."

"పోన్లే రక్షించావ్" అంటూ అరుణ బయటకు వెళ్ళబోతూ కుచ్చిళ్ళు అడ్డుపడి తుళ్ళి, నా భుజాన్ని ఆసరా చేసుకుని ఆగి ఆపైని చిన్న చిరుకేకతో, సిగ్గుపడిన చెక్కిళ్ళతో నా రక్షణ నుంచి తప్పించుకుంది.

"ఇంత భయమా?" అన్నాను.

"భయం కాదులే...." అనేసి తలొంచుకుని పక్క గదిలోకి మెరుపులా మాయమయింది.

* * *

మామయ్య గదిలోకి వెళ్ళాను.... మామయ్య నన్ను చూసి "రాజుగాడితో చెప్పానురా. వాడూ నువ్వూ కలిసి ఆ శ్రీకంఠమూర్తి గారింటికి వెళ్ళండి.... ఆయన ఏదో ఉద్యోగం వేయిస్తాడు...." మామయ్య అంతకు మించి మాట్లాడలేదు. హాల్లోకి వచ్చాను. గోడ గడియారం గుండె చప్పుడు చేసుకుంటోంది.... రాజు బావ గదిలోకి వెళ్లాను....

"కూర్చో" అన్నాడు.

"నాన్న చెప్పాడు. శ్రీకంఠమూర్తి గారింటికి వెడదాం. స్నానంచేసి వస్తాను" అనేసి బయటకు వెళ్ళాడు. నేను తిరిగి హాల్లో కూర్చున్నాను.అది ఏ ఒక్క వ్యక్తి ఆస్తీ కాదు. అక్కడ ఎవరు ఎంతసేపైనా కూర్చోవచ్చు. మామయ్య ఇంట్లో నన్ను ఊపిరి తీసుకోనిచ్చి సేదతీర్చింది ఆ హాలు ఒక్కటే.

నాకు బావే గుర్తుకొస్తున్నాడు. చిన్నప్పుడు బావని వదిలి వుండేవాణ్ణి కాదు. బావ కూడా నేనంటే అభిమానంగా వుండేవాడు. బావ దగ్గర దొంగతనంగా సిగరెట్లు కాల్చడం నేర్చుకున్నాను. నాకు "పుస్తకాల పురుగు" అన్న బిరుదు ఇచ్చింది కూడాబావే.కానీ ఆ బావ ఇప్పుడు కుబుసం విడిచిన పాములా వుండడం నాకుగుండెల్లో గునపాలు గుచ్చుతోన్నట్టుగా వుంది. డబ్బు, హోదా, సంఘం పట్ల సదవగాహన నేర్పని చదువు—యివన్నీ బావని శిలగా మార్చాయనిపించింది.

* * *

బావా,నేనూ శ్రీకంఠమూర్తి గారింటికి వెళ్ళాం.అక్కడకూడా నేను హాల్లో నే కూర్చున్నాను. బావ ఆయనతో మాట్లాడి వచ్చాడు.

"వెడదాం పద. ఆయన చాలా బిజీగా వున్నాడు. సాయం చేస్తాడులే...."

ఇంటికి తిరిగి వచ్చాం. అత్తయ్య కాఫీ యిచ్చింది.

"నేను ఇంటికి వెడతాను.." అన్నాను.

"రెండు రోజులు వుండి వెళ్ళు...." అంది ముభావంగా అత్తయ్య.

"అమ్మ కంగారు పడుతుంది" అన్నాను.

ఆ సాయంకాలం ఆ ఊరి పార్కులో, టౌన్‌హాలో గడిపి ఇంటికి వచ్చాను.... హాల్లో కూర్చోబోతూంటే అరుణ వచ్చి అంది :

"పరాయివాడిలా హాల్లో ఏమిటి....లోపలికి నడు. అన్నం తిందువుగాని" అంది

నేను లేచి లోపలికి వెళ్ళాను.... అరుణే వడ్డన చేసింది.

"అత్తయ్య లేదా ?"

"బయట కూర్చుంది" అరుణ చిన్నగా నవ్వింది. నీలం బోర్డరున్న ఖరావ్ వాయిల్ చీర, తెలటి రవిక. భుజం మీద నుంచి జారిన పమిట నేలకి తగుల్తూ పడగ విప్పిన తెల్ల తాచులా వుంది. దవనం, మల్లెలూ కలిసిన సౌరభం వంటగదిలో గుభాళిస్తోంది.

"మొహమాటం మాని కొంచెం వేసుకో" అంటూ అరుణ నా చేత కడుపు నిండా తినిపించింది. నేను చేయి కడుక్కుంటూంటే....

"నీకు డాబా మిద పక్క వేశాను. ఇటు వెడితే మెట్లు" అంది, దారి చూపించి.

డాబామీగ మడత మంచం వేసుకుని పడుకున్నాను. నిద్ర రావడం లేదు. నక్షత్రాలు లెఖ్ఖ పెడుతూ అవి తేలక అవస్థలో పడ్డాను.

ఇంతలో "మంచి నీళ్ళు అవసరం అవుతాయని" అంటూ అరుణ స్టీలు మర చెంబుతో పైకి వచ్చింది. తిరిగి దవనం మల్లెలూ కలిసిన వాసన.

"ఎంత బావుందిక్కడ" అంది తనలో తానుగా.

నేనేమనలేదు. అరుణ రావడం, ఆ రావడంలో వాతావరణంలో వచ్చిన హఠాత్ పరిణామం నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అరుణ వెంటనే వెళ్ళిపోతే. లేక అరుణ నాకు నచ్చిన విధంగా కనబడక పోతే బావుండుననే ఊహ మనసులో కదులుతోంది.

అరుణ పిట్టగోడనుంచే "ఇటు చూడు బావా" అంది.

లేచి వెళ్ళాను. కింద దూరంగా పాక బయట కొత్త దంపతులు.... స్త్రీ నీడ.... ఆ నీడ:డిలో పడుకున్న పురుషుడు.

"వాళ్ళెంత అదృష్టవంతులు" అంది.

క్షణం నిశ్శబం.

"కిందకి వెళ్ళు, అత్తయ్య ఏమన్నా అనుకుంటుంది."

"గాఢ నిద్రలో వుంది."

నేనేం అనలేదు. ఇంతలో డాబా పైకి దాటి పెరిగిన వేపచెట్టు మీదకి ఓ గుడ్లగూబ వచ్చి వాలి, భయంకరంగా అరిచి అరుణ నెత్తిమీదుగా తిరిగి ఎగురుకుంటూ పోయింద. అరుణ భయంగా నన్ను వాటేసుకుంది. నా గుండెల్లోకి వరదలా దవనం వాసన. మల్లెల గుభాళింపు నా శరీరాన్ని పెనవేసుకుంటూన్న మరో శరీరం, ఏదో ఉద్వేగం విద్యుత్ మాదిరి నా శరీరాన్ని కాలుస్తోంది. సంవత్సరాల నాటి స్నేహం, పురి విప్పుకుని ఆబగా అరుణ అవయవాల కోసం అరుణలో కన్పించే అందంకోసం అర్రులు చాస్తోంది.

ఏదో రాత్రి నలిగిన మల్లెపూవులా, కాడలు వడిలిన దవనం రెమ్మలా అరుణ డాబా మెట్లు దిగడం లీలగా గుర్తుందినాకు- అంతే !

* * *

మర్నాడు తెలతెలవారుతూంటె అత్తయ్యతో చెప్పి బస్‌స్టాండ్‌కి బయలుదేరాను. అరుణ గది తలుపులు వోరగా వేసి వున్నాయి. బస్‌లో కూర్చున్నాను.... బస్ కదిలింది....బస్ అంతా కలయ చూశాను. వెనక సీటులో అరుణ. నేను ఆశ్చర్యంగా చూశాను. నన్ను యెరగనట్టు మామూలుగా చూసింది అరుణ.

అరుణ ఒకతీ ఎక్కడికి వెడుతోందో నా కర్థం కాలేదు. నాలుగు మైళ్ళ తర్వాత ఓ చిన్న ఊళ్ళో బస్ ఆగింది. నేను బస్ దిగి హోటల్లోకి వెళాను. కొంచెం సేపట్లో అరుణా, వెనకే మరో పెద్ద మనిషీ వచ్చారు.

"అలాకూర్చోఅరుణా" అన్నాడాయన.

నా పక్క బెంచీపై కూర్చున్నారు ఇద్దరూ.

"నువ్వు తప్పుపని చేశావమ్మా. తొందరపడ్డావ్. ప్రేమించడం తప్పు కాదనుకో—

"నే చెప్పాను కదండీ మూర్తిగారూ. మా వాళ్లు డబ్బు మనుషులు. రెండు చేతులూ, రెండు కళ్ళూ, ముక్కూ, నోరూ, చెవులూ వున్న ప్రతీవాడు మనిషవడు.... డబ్బు చిల్లరగా మార్చుకుని దాన్ని అన్నం అనుకుని తినడం అలవాటయినవాళ్ళే మా ఇంట్లో సుఖపడతారు."

ఆయన అటూ, ఇటూచూసి, -"మీనాన్న నాకు బాగా స్నేహితుడు. ఆయన నీగురించి కంగారుపడతాడు. ఏం చేయమంటావ్ !"

"చెప్పండి.... మా యింటో పూర్వం పనిచేసిన పాలేరు కొడుకుతో వెళ్ళిపోయానని....ఆయనకు అంతాఅర్ధమవుతుంది."

"పాలేరుకొడుకా.... కనీసం చదువుకున్నాడా.... ఏమిటమ్మా ఇది."

"మి ఇంటికి మా అన్నయ్యతోపాటు ఉద్యోగం గురించి ఓ అబ్బాయి వచ్చాడు చూడండి."

ఆయన జ్ఞాపకం చేసుకుంటూ "అవును రాజు ఎవరో్న తీసుకువచ్చాడు. అతగాడ్ని నేను చూడలేదనుకో...." అని కాసేపాగ "మళ్ళీ ఆలోచించమ్మా. కిందజాతి వాళ్ళని అంతలా నమ్మకూడదు. పండంటి జీవితాన్ని...."

అరుణ నవ్వేసి అంటోంది : "నేను పెద్దింట్లో పుట్టాను. కాని మా బ్రతుకులు, ఆదర్శాలు, ఆలోచనలు అన్నీ నేలవిడిచి సాము చేసేవే ! అంతస్తు బ్రతుకుమీద అసహ్యం పుట్టింది. నాకు...."

"నీ యిష్టం మరి....ఏదో చెప్పాను.... నాకు ఈ వూళ్ళో పనుంది. వెడతాను...." శ్రీకంఠమూర్తిగారు లేచారు.

"నాన్న కన్పిస్తే చెప్పండి .... మా పాలేరు కొడుకుతో వెళ్ళానంటే ఆయనకు అర్థం అవుతుంది....నా గురించి వాకబు చేయక...."

శ్రీకంఠమూర్తిగారు బయటకు వెళ్ళిపోయాడు

అరుణ కుర్చీలోంచి లేచి "నా మీద కోపం వచ్చిందా బావా?" అంది.

నేనేం అనాలో నాకు తోచలేదు....గడిచిన రాత్రి నేను చూసిన అరుణకీ, నేను చూస్తున్న అరుణకీ ఎంతో తేడా వున్నట్టనిపించింది.

"వెడదామా" అంది.

"నేనెందుకు మళ్ళీ నీ కూడా, నీ గమ్యం వేరుగ" అన్నాను.

అరుణ పగలబడి నవ్వుతూ, నలుగుర్నీ చూసి ఆ నవ్వు ఆపుకుంటూ.

"బయటకు రా చెప్తాను" అంది.

ఇద్దరం బయటకు వెళ్ళాం.

అరుణ నావైపు చూసి, "ఏమిటలా దిక్కులు చూస్తున్నావ్.... నా ప్రియుడి కోసమా" అంది.

"నవ్వాపు.... అందరూ మనవైపే చూస్తున్నారు."

"ఆపుతానుగానీ ఆ పాలేరు ప్రియుడు నువ్వెంత వెదికినా కనబడు బావా ! ఎందుకో తెలుసా.... ఆ పాలేరు బావవి నువ్వేకనుక" అంది.

నేను ఆశ్చర్యంగా చూశాను.

"నేను నిన్నరాత్రి నీకు దగ్గరవడానికీ, చిన్నప్పటి నీమీద అపేక్ష మొగ్గలు తొడిగి పువ్వులుపూయడానికీ. నాన్నకీ, అన్నయ్యకీ నీ మీద వున్న చులకన భావమే కారణమయింది బావా. నీకు అంతా తర్వాత చెప్తాను పద."

బస్ రిపేర్ పూర్తి అయింది. ఇద్దరం బస్ ఎక్కాం.

అరుణ చూపులు చాలా తీవ్రంగా వున్నాయి. పెనున్న సూర్యుడు కూడా భయపడి మబ్బుల్లో దాక్కున్నాడు— అందుకే.